# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 14 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 218 పేజీలు 10 వెల : 6/-


# దక్షిణాదిపై కేంద్రం కుట్రను తిప్పికొడతాం!

- సీట్లు రాలేదన్న అక్కసుతో దక్షిణాది ప్రాధాన్యాన్ని తగ్గించే యత్నం
- రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు అంతా ఏకం కావాలి: సీఎం
- కేంద్రంపై పోరుకు 22న చెన్నైలో భేటీకి రావాలని స్టాలిన్ ఆహ్వానం
- రేవంత్‌రెడ్డికి లేఖను అందించిన డీఎంకే బృందం
- అధిష్ఠానం అనుమతితో చెన్నైకి వెళ్తానన్న ముఖ్యమంత్రి



న్యూఢిల్లీ : నియోజకవర్గాల పునర్విభజన పేరిట దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పికొడతామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది నియోజకవర్గాల పునర్విభజన కాదని, అది ముమ్మాటికీ దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని తగ్గించే కుట్రని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టం, చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు 22న చెన్నైలో జరిగే సమావేశానికి రావాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డిని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో రేవంత్‌రెడ్డిని తమిళనాడు మంత్రి కె.ఎన్.నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం కలిసింది. సీఎం స్టాలిన్ రాసిన లేఖను ముఖ్యమంత్రికి అందించారు. అన్ని పార్టీలు, పౌర సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు స్టాలిన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ఎలా వ్యవహరించాలనే అంశంపై స్టాలిన్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన్ను ప్రోత్సహిస్తామని చెప్పారు. “2026 తర్వాత చేపట్టే జన గణన వరకు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టకూడదన్న నిబంధన ఉంది. కానీ, కేంద్రం అవేమీ పట్టించుకోకుండా ఆ ప్రక్రియను తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడులో ఇప్పటికే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశాం. ఈ విషయంలో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిసా, పంజాబ్ రాష్ట్రాలతో కూడిన ఐక్య కార్యాచరణ సమితి(జేఏసీ)లో చేరేందుకు అంగీకారం తెలుపుతారని ఆశిస్తున్నా. జేఏసీలోకి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక ప్రతినిధిని నియమించాలని కోరుతున్నా” అని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. డీఎంకే ప్రతినిధులతో సమావేశం తర్వాత రేవంత్ మీడియాతో మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని తగ్గించే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాల నుంచి బీజేపీకి పెద్దగా ప్రాతినిధ్యం లేదని, ఇక్కడి ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అధిష్ఠానం అనుమతి తీసుకుని చెన్నై సమావేశానికి హాజరవుతానన్నారు.

### బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల ఫలితం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ సభ్యులు, మంత్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను శాసనసభావ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సభలో ప్రతిపాదించగా స్పీకర్ ఆమోదించారు. సస్పెన్షన్ ప్రకటన చేయగానే సభలోనే ఉన్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని బయటకు వెళ్లిపోవాలని ఆదేశించారు. దీంతో ఆయన సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు ఉదయం శాసనసభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. ప్రారంభంలోనే ఆయన దూకుడుగా ప్రభుత్వాన్ని ధాటిగా, వ్యంగ్యంగా విమర్శిస్తూ మాట్లాడారు. ఆ సమయంలో కాంగ్రెస్ సభ్యులు ఆయన ప్రసంగానికి అడ్డుతగిలారు. ‘సభను ఆర్డర్‌లో పెడితేనే మాట్లాడతా’ అంటూ జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి అన్నారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంభోదిస్తూ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీనికి ప్రతిగా జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ”ఈ సభ నీ సొంతం కాదు. మా అందరి తరఫున కూర్చున్న పెద్దమనిషివి మాత్రమే” అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా మిగతా 10లో..

### మద్యం దిగుమతులపై

## 200 శాతం పన్ను..

### ఈయూకు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్:** షాంపైన్, వైన్ సహా అన్ని రకాల మద్యం దిగుమతులపై 200 శాతం పన్ను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను హెచ్చరించారు. అమెరికా విస్కీపై యూరోపియన్ యూనియన్ 50 శాతం సుంకాన్ని విధిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరికలు చేశారు. ‘యూరోపియన్ యూనియన్ అధికారులు ప్రపంచంలోనే అత్యంత శత్రువులుగా వ్యవహరిస్తూ అవమానకరంగా పన్నులు వేస్తున్నారు. అమెరికాను దెబ్బతీయడమే వారి ఏకైక లక్ష్యం. విస్కీపై యాభై శాతం సుంకాన్ని వసూలు చేస్తున్నారు. దీనిని తక్షణమే తొలగించకపోతే మేము కూడా ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాల నుండి వస్తున్న అన్ని రకాల వైన్స్, షాంపైన్లు, ఆల్కహాల్ ఉత్పత్తులపై త్వరలోనే 200 శాతం సుంకం వేస్తాం. అని పేర్కొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-03-2025


## ఫోర్త్ ఫేస్ లోని హౌసింగ్ బోర్డు సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఇంచార్జి బండి రమేష్‌కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 కి సంబంధించి ఫైనల్ కాస్ట్,అధిక వడ్డీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు నివాసితులు గురువారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఫోర్త్ ఫేస్ వెంచర్ 2 లోని ఫ్లాట్స్‌కు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఫైనల్ కాస్ట్ విషయంలో అధికంగా రేటు నిర్ణయి స్తున్నారని వడ్డీ సైతం వేస్తూ తమను ఆందోళనకు గురి చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని రమేష్‌కి వారు విజ్ఞాపన పత్రం అందజేశారు.దీనిపై రమేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను మంత్రి దృష్టికి అవసరమైతే సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తానని బాధితులకు హామీ ఇచ్చారు.దీంతో నివాసితులు హర్షం వ్యక్తం చేశారు...

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి.. జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

వివేకానంద నగర్ డివిజన్ బస్తికి చెందిన ఎల్. వనిత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి (సీఎంఆర్ ఏఫ్‌బిఎల్ ఓసి) ద్వారా మంజూరైన 1,50,000/- లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ ఏఫ్‌బిఎల్ ఓసి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు రాఘవులు,వెంకన్స్ తదితరులు పాల్గొన్నారు.

## కేపిహెచ్ బి 5వ ఫేస్ వద్ద జనసేన జెండాని ఆవిష్కరించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని జనసేన పార్టీ ఆఫీస్ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి జనసేన పార్టీ జెండా ఆవిష్కరించరు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ జన సైనికులకు ,వీర మహిళలకు ,ప్రజలకు అందరికీ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 14 తారీకున పిఠాపురం చిత్రాడ లొ జరుగుతున్న జనసేన సభా వేదికకు తెలంగాణ రాష్ట్రం కూకట్పల్లి నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో బయలుదేరుతున్నామని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు...

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన గుర్రం స్వరాజ్యం కి 45,500 /- రూపాయల చెక్కులను చింతకాని మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ చేతులు మీదుగా పంపిణీ చేయడంజరిగింది.కార్యక్రమంలోనున్న నాగయ్య, తనేటి అప్పారావు, సోములూరి ముత్తయ్య, కందిబండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి,కనీస మద్దతు చట్టం తేవాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగంహేమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటాకు రూ .25 వేలు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చింతకాని మండల సమితి నాల్గవ మహాసభ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మార్గం శ్రీను,తాళ్లూరి యాదగిరి అధ్యక్షతన జరిగింది.సీనియర్ రైతు సంఘం నాయకులు పుల్లా సాహెబ్ పతాకావిష్కరించారు.ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందన్నారు దేశంలో 50 శాతానికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కుట్ర చేస్తుందన్నారు వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా సవతి ప్రేమ కనబుస్తుందన్నారు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకుండా వ్యవసాయ రంగానికి ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న పెట్టు బడులతో రైతులకు కనీస గిట్టుబాటు ధర అందక పోవడంతో నష్టాల్లో కూరుకు పోయి రైతు ఆత్మహత్యలు పెరిగిపోతు న్నాయన్నారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం మరిచిపోవడం వల్లనే ఓడిపోయిందని రైతులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ వల్ల పోడు రైతులతో పాటు సాధారణ రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళా ఖాతంలో కలిపేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాది గడిచిన సమస్యను పరిష్కరించడం లేదని తక్షణమే అర్హులైన రైతు లందరికీ పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తున్నామని రైతుల సంఘటితమై భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న వైరా లో జరిగే ఖమ్మం జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఉపాధ్యక్షులు వేపూరి రవీంద్రబాబు,కోశాధికారి కూచిపూడి రవి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిళ్ళపల్లి ఏసు, కార్య దర్శి తాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోటి రామాంజనేయులు,సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు రాసాల మోహన్ రావు,పదిమల వెంకట నర్సయ్య,పెరిక ప్రభాకర్,గోగుల ఆది,దొబ్బులు వెంగళరావు, బాలాజీ,బొడ్డు కొండలరావు, తాళ్లపల్లి అజయ్ పాల్గొన్నారు.

# అమర వీరులనుస్మరించుకుంటూ ఎస్ఎఫ్ఐలో భారీ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి




భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి మరియు వారి విప్లవాత్మక భావజాలాన్ని గుర్తుచేసేందుకు ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి మండలం ఆధ్వర్యంలో ఒక భారీ ర్యాలీ నిర్వహించబడింది. విద్యార్థులు, యువకులు భారీగా పాల్గొని జైభగత్ సింగ్ నినాదాలతో ర్యాలీ గగనభేరి మోగించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, "భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు చూపిన త్యాగ మార్గం మనకు ఎప్పటికి ఆదర్శ ప్రాయమైనది.విద్యార్థుల హక్కుల కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే విధంగా వీరి స్ఫూర్తిని మనం అనుసరించాలి." అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి మండల అధ్యక్షుడు నందీశ్వర్, కార్యదర్శి సుబ్బు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు.ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాదం, సమాజవాదం సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమాన్ కూకట్ పల్లి మండల్ కమిటీ సభ్యులు, మహేందర్,ఆనంద్,మహేష్,చైతన్య రెడ్డి, ఆశిష్ రక్షిత్,మహేశ్వర్,వాసు, ప్రణయ్,కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు..

## ఆధ్యాత్మిక సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ సంకష్ట హర గణపతి సహిత విజయదుర్గ మాత గజస్తంభ ప్రతిష్టాపన మహొత్సవము, మార్చ్ 4'వ తేదీన విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు అందరూ కలసి ఏర్పాటు చేసుకున్న ఆధ్యాత్మిక సమావేశంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, సంకష్టహర గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అభివృద్ధిలో వారు చేస్తున్నటువంటి సహకారానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు అందరూ కలిసి కృతజ్ఞత భావంతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు, అనంతరం రాజేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరిని ఆత్మీయంగా పలకరిస్తూ కలిసి భోజనం చేశారు..

## మాదిగలను అణగదొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మూడవరోజు కొనసాగుతున్న నిరవధిక దీక్షలు.మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ, ఎంఎస్పి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము జాన్రాజ్ మాదిగలు మాట్లాడుతూ అసెంబ్లీలో వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ తీసుకువచ్చాయినా ఉద్యోగ నియామకాలు భర్తీ చేసి మాదిగలకు న్యాయం చేస్తా అని చెప్పి మాట తప్పి వర్గీకరణ చేయకుండానే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ భవిష్యత్తు ఉండదని, మాదిగల యొక్క ఆగ్రహానికి రేవంత్ రెడ్డి గురికాక తప్పదని, రాజకీయ పతనం కూడా చూడవలసి వస్తుందని హెచ్చరిస్తూ భవిష్యత్తు రోజుల్లో ఎలాంటి ఎలక్షన్ కు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేలమట్టం చేసే విధంగా మాదిగలు చైతన్యం కావాలని, పిలుపునివ్వడం జరిగింది.ఈ దీక్షలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ ,కార్యకర్తలు ఏపూరి ప్రకాష్ రావు, చిర్ర కృష్ణ , వీరాంజనేయులు, కళ్యాణ్, రవి, స్వరూప, వెన్నెల తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు



### పర్వతనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కార్యకర్తల ఆనందోత్సహాలు,కోలాహలం నడుమ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి గురువారం ఉదయం పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,తెలంగాణ జాగృతి శ్రేణులు, అభిమానులు ఆమె నివాసానికి తరలివచ్చారు.ఉదయం నంది నగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశిస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు డప్పుల చప్పుళ్లు, గజమాలతో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలందరినీ కలుసుకున్న ఎమ్మెల్సీ కవిత ప్రతి ఒక్కరిని పేరుపేరున పలకరించారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు,ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని జాగృతి సీనియర్ నాయకులు పర్వతనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా శ్రీధర్ రావు సైకిళ్లను పంపిణీ చేయించారు.వికలాంగుడికి ట్రై స్కూటీ కూడా పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు బొల్ల శివ శంకర్ ఆధ్వరంలో బీసీ కుల సంఘాల నేతలు ఎమ్మెల్సీ కవితను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా తన నివాసంలో వేడుకుల తర్వాత శాసన మండలికి వెళ్లగా అక్కడ బీఆర్ఎస్ పార్టీ శాసన మండలి పక్షం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూధనా చారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలోనూ కేక్ కట్ చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్సీ సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ చైర్మన్లు దేవి ప్రసాద్ ,అయాచితం శ్రీధర్,రాజీవ్ సాగర్ ,దూదిమెట్ల బాల్ రాజ్, రామ్ చందర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, రజిని సాయి చంద్,గెల్లు శ్రీను,మఠం భిక్షపతి,గజ్జెల నగేష్,టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్ర తనోభ, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, శుభప్రద పటేల్, ఇంతియాజ్ ఇషాక్, నిజామాబాద్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయేషా ఫాతిమా, విజిత్ రావు, అభిలాష్ రావు, రూప్ సింగ్, రామ్ బాబు యాదవ్, హమాలీ శ్రీను, మారయ్య, జాగృతి నాయకులు, శ్రేణులు ఎమ్మెల్సీ కవిత నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-03-2025



# గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

**రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ**

**ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్**

**కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం,స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు.రోడ్డు,రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేం దుకు,ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహద పడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.సోమవారంలోగా వివరాలతో కూడిన నివేదిక పంపిస్తా.కలెక్టర్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.జిల్లాలోని ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు పంపిస్తామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత, విత్తన శుద్ధి పరిశ్రమలకు అనుగుణంగా ఏటీసీ కేంద్రాలలో కోర్సులను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. జూమ్ మీటింగ్ లో సంబంధిత శాఖల అధికారులు, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

మన స్థానిక గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నా గారి అధేశం మెరకు గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో, గాంధారి మార్కెట్ కమిటీ అవరణలో గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఐజజదీ ఐజమీ డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్ గారు, మరియు స్థానిక ఎఎంసి చైర్మన్ బండారి పరమేశ్వర్ గారితో కలిసి శనిగల కొనుగోలు కేంద్రం ప్రారంబించడం జరిగింది ఈ కార్యక్రమములో , సొసైటీ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్ గారు, డైరెక్టర్లు ధోల్లు సాయిలు గారు, తాడ్వాయి సంతోష్ కుమార్ గారు ,గోవింద్ గణపతిరావు గారు ,గాంధారి సొసైటీ సీఈఓ గాండ్ల సాయిలు గారు, గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ గారు, తాజా మజా తుర్పు రాజులు గారు, గాంధారి మండల ఏ ఓ రాజలింగం గారు,ఏ ఇ ఓ లు, రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**



టైమ్స్ అఫ్ వార్త- కూకట్ పల్లి

ఎమ్మెల్సీ కల్వకుంట్లకవిత జన్మదినం సందర్భంగా వారి నివాసంలో డివిజన్ . మహిళా నాయకురాలతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సరిహద్దు బోర్డులు ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో బాలానగర్ సిఐ నరసింహ రాజు పోలీసు స్టేషన్ అధికార పరిధిలను సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు.బాలానగర్ ఏసీపీ హనుమంతరావు చేతుల మీదుగా ఐడిపిఎల్ కూడలిలో బోర్డులను ప్రజల అవసరార్థం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాం నారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడుతూ,"ఈ బోర్డుల ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుంది. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో త్వరగా పరిష్కరించు కోవచ్చు"అని అన్నారు.అనంతరం సిఐ నరసింహ రాజు మాట్లాడుతూ,"ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. దీనివల్ల నేరాలు తగ్గుతాయి,ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగుపడతాయి"అని పేర్కొన్నారు..ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు,వీధులు మరియు కూడళ్ల వివరాలతోపాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చా మన్నారు.ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉ ఒటాయని స్థానికులు తెలిపారు.ఈ కార్య క్రమానికి స్థానిక ప్రజలు,వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు...

## ప్రశాంత వాతావరణంలో హెూళీ వేడుకలు నిర్వహించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



హెూళీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా, జాగ్రత్తగా ఉంటూ, ప్రశాంత వాతావరణ హెూళీ పండుగ వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెూళీ వేడుకల్లో పాల్గొనేవారు ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పండుగను జరుపుకోవాలని సూచించారు. హెూళీ పేరుతో రోడ్డు మీద వెళ్లే సంబంధం లేని వారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని, రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించవద్దని సూచించారు. మద్యం సేవించి రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేసినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. పండుగ రోజున నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రమాదంలో గాయపడ్డ కరాటే మాస్టర్‌కు ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





జిల్లాలోని శ్రీరాంపూర్ కు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలు కావడంతో జిల్లా ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి, అండగా నిలిచారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముందుగా బాధితుడు సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్యకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కోశాధికారి కనగర్తి రమేష్ లు మాట్లాడుతూ, సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్య నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుము భాగంలో బలమైన దెబ్బ తగలడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని, దానికి రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలుపగా,కరాటేని జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న భూమయ్య ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉంటుందని తెలుసుకొని,అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ కలిసి భూమయ్యకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షురాలు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, సీనియర్ మాస్టర్లు హరికృష్ణ, నరేష్, ప్రసాద్, రమేష్ రాజా, రవి, రాజేష్, శ్యాం లు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్**






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధి కారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు ఏరియాలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం జి దేవేందర్ అధ్యక్షతన ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్ సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో నిర్వహిస్తున్న పర్యావరణ విభాగానికి సంబంధించిన చేస్తున్న, చేయబోయే పనులను సమీక్షించి, తగు సలహాలు సూచనలు అందజేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, పనులను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఎండి ఖాదిర్, ఏరియా పర్యావరణ అధికార వెంకట్ రెడ్డి, సంబంధిత సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చిన్నారి సందెల మహిర జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పొన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్, తదితర పరీక్ష సామాగ్రిని అందించి, పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ,సందెల మహిర పుట్టినరోజును పురస్కరించుకుని చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మహిరాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు, ఇతర శుభకార్యాల సందర్భంగా ప్రతి ఒక్కరు చిన్నారి మహిర ను స్ఫూర్తిగా తీసుకొని, సమాజ సేవ చేసేందుకు తమ వంతుగా ముందుకు రావాలని కోరారు.పదవ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి భారం కాకూడదనే ఆశయంతో పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులతో అత్యుత్తమ జిపిఏ లు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు దాడి రాజు, ఎండీ జావిద్, పాషా, రవీందర్, నాగరాజు, చరణ్ లు పాల్గొన్నారు.

## శవయాత్రలో భగవద్గీత శ్లోకాలను ప్లే చేయవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వైకుంఠ రథంలో శివయాత్ర సమయంలో భగవద్గీత శ్లోకాలను ప్లే చేయవద్దని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి కోరారు. ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకుంఠ రథంలో, శవయాత్ర సమయంలో భగవద్గీత శ్లోకాలను ప్లే చేయడం వల్ల ప్రజలు ఇబ్బంది కరంగా భావిస్తున్నారని తెలిపారు. భగవద్గీత రికార్డును వైకుంఠ రథంలో, శవయాత్ర సమయంలో ప్లే చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంటెంకి దుర్గరాజు, కే శివ లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో,నిలుస్తూ ప్రజల పక్షనా నిలబడుతున్న ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నాయకులు మోచి గణేష్,ఎర్రవటి సాయిబాబా,రమేష్ యాదవ్,బురిగారి మహేష్,చాకలి సాయిలు,గౌస్,ఆటో మౌల,శివకుమార్ సూరితో పాటు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నేడే హున్సాలో పిడిగుద్దులాట..

- ఆట నిర్వహణకు గ్రామస్తుల ఏర్పాట్లు
- వారం రోజుల నుంచి మంజీర నదిలో కొనసాగుతున్నా ప్రాక్టిస్
- నిర్వహించకపోతే గ్రామానికే అరిష్టం..
- వందేళ్లుగా కొనసాగుతున్న ఆచారం..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి (బోధన్ )

వందేళ్ళ నుంచి అనాదిగా వస్తున్నా ఆచారం ప్రకారం పీడీగుద్దుల ఆట నిర్వహణకు గ్రామస్తులు సిద్ధమవుతున్నారు. నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్సా గ్రామం లో పురాతన కాలం నుంచి విచిత్రమైన పిడిగుద్దుల( కొట్టుకోవడం) ఆటను కొనసాగిస్తున్నారు. కంప్యూటర్ యుగం లోను ఎన్నో కొత్తకొత్త టెక్నాలజీలు, మార్పులు వస్తున్నా గ్రామస్తులు మాత్రం పురాతన పీడీగుద్దుల ఆటను కొనసాగిస్తున్నారు. ఈ ఆటలో ఒకరిపై ఒకరు పీడీ గుద్దులతో కొట్టుకోవడం సరైన ఆటకాదని ఈ ఆటను నిర్వహించవద్దని అధికారులు గతంలో ఎన్నో సార్లు హెచ్చరించిన గ్రామస్తులు ఆటను నిర్వహిస్తున్నారు. ఈఆటను తిలకించడానికి నిజామాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి తండోపాతండాలుగా తరలివస్తారు.

### ఆట తీరు ఇలా..

గ్రామంలోని ప్రజలు రెండు వర్గాలుగా విడిపోతారు. గ్రామం మధ్యలో ఉన్నా చావిడి వద్ద ఉన్నా ఖాళీ స్థలంలో రెండు వైపులు కట్టెల పాతుతారు. రెండు కట్టెల మధ్యన బలమైన దొడ్డుతాడు కడుతారు. తాడుకు ఇరువైపుల రెండు వర్గాలకు చెందిన ప్రజలు ఉంటారు. ఆటకు ముందుగా గ్రామస్తులు గ్రామదేవ తలకు పూజలు చేసి, అనంతరం గ్రామంలోని గ్రామపెద్దమనుషులు పటేల్, పట్వారీలను డప్పులు బాజాలతో పిడీగుద్దుల ఆట నిర్వహించే స్థలం వద్దకు తీసుకవస్తారు.ఆట వద్దకు కులాలవారిగా గ్రామస్తులందరు చేరుకోగానే తాడుకు ఇరువైపుల రెండు వర్గాలుగా విడిపోతారు.రెండు వైపుల నుంచి ప్రజలు చేతులతో ఒకరిపై ఒకరు పీడీగుద్దులతో కొట్టుకుంటారు. ఇలా సుమారు 15 -20 నిమిషాల వరకు పీడీ గుద్దులతో కొట్టుకుంటారు. ఈ ఆటలో కొందరి ముఖంపై , చేతులు, వీపులపై రక్తాలు కూడ వస్తాయి.రక్తం కారిన లెక్కచేయకుండ అలానే కొట్టుకుంటునే ఉంటారు. ఇలా ఆట ముగిసిన తర్వాత గాయలైన వారికి తెల్లసున్నంతో గాయంపై పూసుకుంటారు. అనంతరం ఒకరినోకరు అలింగనం చేసుకుంటారు. ఆట స్థలం నుంచి డబ్బులు బాజాలతో హెూలీ కేకలువేస్తు గ్రామంలో తిరుగుతుంటారు.

### ఆట నిర్వహించకపోతే గ్రామానికే అరిష్టం..

ప్రతియేట హెూలీ పండుగా రోజున పీడీగుద్దుల ఆట నిర్వహించకపోతే గ్రామానికే అరిష్టం వస్తుందని గ్రామస్తుల నమ్మకం. ఆట నిర్వహిస్తే సుఖసంతోషాలతో పాటుగా పాడి పంటలు పుష్కలంగా పండుతాయని గ్రామస్తుల నమ్మకం, పీడీ గుద్దుల ఆటకు ముందుగా కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈ ఆటరోజున గ్రామానికి చెందిన వారు వేరే ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్ననారు. ఆడబిడ్డలు ఖచ్చితంగా హెూలీ రోజున గ్రామానికి చేరుకుంటారు. ప్రతి ఇంటిలోను ఆటపడుచులు, బంధుమిత్రులతో కళకళాలాడుతుంటాయి. ఆటను తిలకించడానికి బోధన్, నిజామాబాద్ చుట్టు ప్రక్కల గ్రామాలతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ప్రజలు అత్యధికంగా తరలివస్తారు.

### మంజీర నదిలో కొనసాగిన కసరత్తు..

గ్రామానికి చెందినన యువకులు, గ్రామస్తులు ప్రక్కనే మంజీర నది ఉండడంతో వారం రోజుల నుంచి రాత్రివేళలో కసరత్తు చేస్తున్నారు.పండుగాకు ముందుగానే ప్రాక్టిస్ చేస్తే ఒకరిపై ఒకరు కొట్టిన దెబ్బలు తగులవని అంటున్నారు. ప్రాక్టిస్తో తమకు ఎవరైన కొట్టిన దెబ్బ తగులకుంటా, ఇతరు లు తమపై కొట్టిన దెబ్బను తట్టుకునే శక్తి ఉండడానికి ముందుగానే ప్రతియేట ప్రాక్టిస్ చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఆటను నిర్వహించే రోజున గ్రామంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు. పోలీసుల సమక్షంలోనే ప్రజలు ఒకరిపై ఒకరు కొట్టుకోవడం జరుగుతుంది. ఆటముగిసిన తర్వాత గ్రామస్తుంలదరు ఒకటిగా కలిసిపోతారు. పిడి గుద్దులాటలో తమకు ఎలాంటి బేదాభిప్రాయాలు ఉండవని గ్రామస్తులు చెబుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ మంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమదైన శైలిలో పోరాడి 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నిర్వహించిన కవిత నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎనుగందుల మురళి, సుదం రవిచందర్, ఫహీమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు పంచేది ఎప్పుడు..?

### సిపిఎం ఆధ్వర్యంలో పేదలతో గృహప్రవేశం నిర్వహిస్తాం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్లు ఇండ్లను పేదలకు ఎందుకు పంచడంలేదని, ప్రభుత్వం పంచకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పేదలతో కలిసి,ఆ ఇండ్లలో గృహప్రవేశం నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి లు స్పష్టం చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్లను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్లు నిర్మించగా పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో కోట్లాది రూపాయలతో 500 పైగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి, సర్వేల పేరుతో సంవత్సరాలు గడిపిన బిఆర్ఎస్ ప్రభుత్వం,అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కరికి సైతం ఇండ్లు ఇవ్వలేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పేదలకు పంచడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆరోపించారు.కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించి, నేడు ఎవరికి ఇవ్వకపోవడంతో పిచ్చి మొక్కలతో,గోడలు బీటలు వారి,కిటికీల అద్దాలు పగిలి,పందులకు, కుక్కలకు ఆవాసాలుగా మారడమే కాకుండా,మందుబాకులకు పేకాట రాయులకు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఈ డబుల్ బెడ్రూం ఇల్లు అడ్డాగా మారుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తన గౌరవాన్ని నిలుపుకునే విధంగా అర్హులైన పేదలందరికీ పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో ఇల్లు లేని నిరుపేదలందరితో గృహప్రవేశం చేయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, ఎర్మ పున్నం, బొడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, దుంపల రంజిత్ కుమార్, సామల ఉమారాణి, దాగం శ్రీకాంత్, భాగ్య, నిర్మల లు పాల్గొన్నారు.

## సింగరేణి సూపర్వైజర్లకు కరువైన రక్షణ

### కేకే ఓసిపిలో సూపర్వైజర్లపై దాడికి యత్నించిన కాంట్రాక్ట్ సిబ్బంది

### చోద్యం చూస్తున్న సింగరేణి యాజమాన్యం

### నల్లబ్యాడ్జీలతో సూపర్వైజర్ల నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందుండే ఫ్రంట్ లైన్ మైనింగ్ సూపర్వైజర్లకు సింగరేణిలో రక్షణ కరువైందని ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ నాయకులు ఆరోపించారు. ఏరియాలోని కేకే ఓసిపిలో బుధవారం ఐడియాల్ ప్రైవేట్ కంపెనీ ఉద్యోగులు సింగరేణి మైనింగ్ సూపర్వైజర్లపై భౌతిక దాడికి యత్నించారని ఆరోపిస్తూ, గురువారం సూపర్వైజర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనింగ్ స్టాఫ్ సిబ్బంది మాట్లాడుతూ, సింగరేణి మైనింగ్ సూపర్వైజర్ల పైన ఐడియల్ ప్రైవేట్ కంపెనీ ఉద్యోగులు భౌతిక దాడికి ప్రయత్నించగా, యాజమాన్యం చోద్యం చూస్తూ ఉండి పోయిందని ఆరోపించారు. బుధవారం ఏరియాలోని కేకే ఓసిపి లో బ్లాస్టింగ్ కు సంబంధించిన ఐడియల్ కంపెనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగులు ఓసిపి హెడ్ ఓవర్ మెన్ లపై దౌర్జన్యంగా భౌతిక దాడులకు ప్రయత్నం చేశారన్నారు. ఓవర్ మెన్ లు తన విధుల్లో భాగంగా పై అధికారుల ఆజ్ఞల ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందని, బ్లాస్టింగ్ కు సంబంధించిన రికార్డులు, మినిమేట్ రికార్డులు, ఎక్స్ ప్లోజివ్ లకు సంబంధించిన రికార్డులను, పరిశీలించి, సంతకాలు చేయాల్సి ఉంటుందన్నారు. అయితే ఆ రికార్డులు సరిగ్గా లేకపోవడంలో సంతకాలు చేయమని మైనింగ్ సూపర్వైజర్ తెలుపగా, ఐడియల్ కంపెనీ చెందిన ఉద్యోగులు సూపర్వైజర్ ను బెదిరిస్తూ, దాడికి చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. ఈ సంఘటనపై ఓసిపి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తే, కొందరు అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందు ముందు ఇదే పరిస్థితి కొనసాగితే ప్రైవేట్, కాంట్రాక్టర్లు లతో సింగరేణి మనుగడ లేకుండా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా మైనింగ్ సూపర్వైజర్ పై దాడికి యత్నించిన ప్రైవేటు ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ సబ్ కమిటీ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, ఏరియా ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అడ్డు శ్రీనివాస్, యూనియన్ బ్రాంచ్ నాయకులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రాజేష్ యాదవ్, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు అంతర్గత నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థులందరూ తమ అంతర్గత నైపుణ్యాలను మెరుగుపరచుకొని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ప్రముఖ సైకాలజిస్ట్, గ్రాఫాలజిస్ట్,మోటివేషనల్ స్పీకర్,సాఫ్ట్ స్కిల్స్ అనలస్ట్ బొల్లంపల్లి సత్య ప్రకాష్ తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో గురువారం పీఎంశ్రీ పథకంలో భాగంగా మనో విశ్లేషణాత్మక పేరణ, శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై,విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యాలయంలోని ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన సైకలాజీ, మోటివేషన్ తరగతులలో పలు అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు.గ్రాఫాలజీ, స్టాఫ్ స్కిల్స్ గురించి విద్యార్థులకు మూడు గంటల పాటు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొంటూ, సైకాలజిస్ట్ తో పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో నైపుణ్యాలు దాగి ఉంటాయని,వాటిని సరైన రీతిలో బహిరతం పరచడానికి మెంటార్ సైకాలజిస్టుల సహకార అవసరమవుతుందని తెలిపారు. అనంతరం విద్యాలయ ప్రిన్సిపల్ కేరమా కళ్యాణి మాట్లాడుతూ,మనోవిజ్ఞాన శాస్త్ర పర్యవేక్షకుల శిక్షణలో నిర్వహించబడే ఈ ప్రేరణాత్మక సదస్సులతో విద్యార్థులు ఎన్నెన్నో కొత్త విషయాలు నేర్చుకో వచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, ఉపాధ్యాయినులు ఉమాదేవి, సరస్వతీ,పుష్పాల రజితలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని సింగరేణి ఏరియా ఇంచార్జ్ జిఎం, వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జి) అధ్యక్షుడు విజయ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో 60వ క్రీడా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి యేటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణి పేరు ప్రఖ్యాలు తీసుకువస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని తెలిపారు. అనంతరం ఏరియా కోలిండియా స్థాయిలో మెడల్స్ సాధించిన కళాకారులను, క్రీడాకారులను ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అదేవిధంగా డిపార్ట్మెంట్ స్థాయిలో నిర్వహించిన క్రీడలో గెలిపిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్, ఏరియా డివైపిఎమ్ మైత్రేయ బందు, క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన





### రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా

### విద్యాశాఖ బలోపేతం, నూతన విద్యా విధానంపై వీ.సీ ద్వారా సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన ప్రారంభించడం జరుగుతోందని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. గురువారం ఆమె విద్యా శాఖ కమిషనర్ నర్సింహారెడ్డితో కలిసి హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ, ఎస్సీఈఆర్టీ తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో ( ఎఫ్ ఎల్ ఎన్ ) లో కృత్రిమ మేధను ఉపయోగించి బోధనను మెరుగుపరచడానికి ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టుగా 6 జిల్లాల్లో ప్రారంభించిందని అన్నారు. ఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించామని,ప్రతి జిల్లా నుంచి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుంచి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇప్పించామని తెలిపారు. ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నా, ప్రాథమిక స్థాయిలో భాషలో అభ్యసనా సామర్థ్యాలు, అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో వెనకబాటులోనే ఉంటున్నారని. ఈ విషయాన్ని వివిధ విద్యా పరిశోధన, సర్వే సంస్థలు కూడా వెల్లడి చేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-03-2025
5

# తప్పుడు కూతలు కుస్తే తాట తీస్తాం

## హరీష్ రావు, కవితను హెచ్చరించిన డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తప్పుడు కూతలు కూస్తే తాటతీస్తామని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ కవితను, ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,నిజామాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పై మాట్లాడిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీష్ రావ్, ఏమ్మెల్సీ కవిత గాని రేవంత్ రెడ్డి పై వాడిన భాషను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి ఇదే విదంగా కొనసాగుతే ఇంకోద్దిగా ముందుకు వెళ్లే పరిస్థితి అంటే మార్చురికి పోయే పద్ధతిలో మాట్లాడారన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన సామెతలు బహుశా హరీష్ రావు గానీ, కవితకు గాని పల్లెటూరులో వాడే సామెతలు తెలవవేమో అన్నారు.సాధారణంగా పల్లెటూరులలో ఊరుకి దూరం అవుతున్నావ్ కాటికి దెగ్గర అవుతున్నవ్ అనే సామెతను ఉదాహరణగా మాట్లాడకుంటారని, దీనినే రేవంత్ రెడ్డి చావు అనే పదం బాగుండదని మార్చురి అని వాడా రన్నారు.దీని అర్థం కెసిఆర్ కు మాత్రం తెలుసు కానీ ఇవి



తెలువని హరీష్ రావు ఎర్రి లేసిన కుక్క లాగా మాట్లాడా రన్నారు.ఈ రాష్ట్రములో 14నెలల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి గాని, సంక్షేమ పథకాలపై మీకు దమ్ము, దేర్యం ఉ ంటే అసెంబ్లీ వేదికగా మాట్లాడండి అన్నారు. అంతే కానీ మీ బామ్మరిదీ పైన, మీ మరదలు పైన ఆధిపత్యం కోసం నువ్వు చేసే వ్యాఖ్యలు ఉన్నాయో వాటిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండి స్తుందన్నారు. ఈరోజు నిజంగా కెసిఆర్ ను మార్చురికి పంపాలను కుంటుంది ఎవరు బీజేపీ కోవర్ట్ గా కెసిఆర్ కొడుకును, కూతురును హింసిస్తే, ఆ హింసకు తట్టుకోలేక కెసిఆర్ చనిపోతే ఆ బీజేపీ పార్టీని పట్టుకొని ఏదయితే తమిళ నాడులో జయలలిత పార్టీని ఎట్లయితే బీజేపీ చేరదీసిందో అట్లనే ఇక్కడ కూడా చేసే ఆలోచన హరీష్ రావుదని ఇవన్నీ కూడా ప్రజలు, పత్రికల్లో వస్తున్నవే తప్ప మా కాంగ్రెస్ పార్టీ అన్న మాటలు కాదని హరీష్ రావును విమర్శించారు. నిజంగా నీకు దమ్ము ఉంటే పిచ్చి కుక్క లాగా అరవకుండా మీరు పాలించిన 10 సంవత్సరాలలో అవినీతి పై కానీ మేము అధికారంలోకి వచ్చిన ఈ 14నెలల కాలంలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా వుండాలే తప్ప గుంట నక్క లాగా, పిచ్చి కుక్క లా మాట్లాడిన నీ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ రాష్ట్రలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిన్న అసెంబ్లీలో గవర్నర్ గారి ప్రసంగంలో ఈ రాష్ట్రమే విధంగా ముందుకు వెళ్తుందో స్పష్టంగా తెలపడం జరిగిందన్నారు. మరో పక్క మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణ మాపి, బోనస్, గ్యాస్ సిలిండర్ కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి పథకాలను ప్రజలకు ఇస్తూ, మరో పక్క గత 10సంవత్సరాలనుంచి మీరు చేసిన అప్పులను కడుతు, ఈ రాష్టాన్ని ముందుకు తీసుకెళు తున్నాం అని గుర్తు చేశారు. నిన్న అసెంబ్లీలో మాట్లాడిన గవర్నర్ కాంగ్రెస్ కార్యకర్తలా మాట్లాడరని అంటున్నారు. మరి మీరు అధికారంలో వున్నప్పుడు బీజేపీ కార్యకర్తల మాట్లాడరా అని విమర్శించారు. గవర్నర్ ప్రభుత్వం ఇచ్చిన సమాచారాన్ని చదివారు. గవర్నర్ తన బాధ్యతను నిర్వ హించారు.పది సంవత్సరాలుగా అక్రమంగా సంపాదించిన సొమ్ము ఒక్కొక్కటిగా బయటకు వస్తుంటే ఇలాంటి ఆరోపణలు రేవంత్ రెడ్డిపై చేస్తుంటే ఊరుకునేది లేదని, బీజేపీ కోవర్ట్ ఐన హరీష్ రావును తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్, అగ్గు బోజన్న, బాగా రెడ్డి, కనపూర్ లింగం, దుబ్బ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన వారికి శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్ వారి తరఫున చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో శ్రీరామ్ చిట్స్ డీజీ ఎం వారి ఆధ్వర్యంలో గురువారం ఆనరోగ్యంతో మృతి చెందిన బసిరెడ్డి సుదర్శన్ రెడ్డి ,తమ్మలిసంగయ్య ,టేకుల బసవయ్య ,కుటుంబాలకు శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్లో రామంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిజిఎంమాట్లాడుతూ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ప్రస్తుత జీవిత కాలంలో ఎంతో ముఖ్యమైనవని, అవి మరణించిన కుటుంబాలకు ఎంతగానో చేయుతనిస్తుందని ఆయన పేర్కొన్నారు .పాలసీ చేసిన సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు సైతం పెన్షన్ వర్తిస్తుందని, ప్రతి నెల పెన్షన్ శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్ ద్వారా ఇది ఒక అత్యుత్తమైన కొత్తపథకాన్ని ప్రారంభించామని ఆయన తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ స్తోమతను బట్టి ఇన్సూరెన్స్ ను తప్పకుండా చేయించుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల దేవేందర్రెడ్డి (బాన్సువాడ డివిజన్ ఉద్యమ ఫోరం ప్రధాన సలహాదారు) బసిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీఎంపిటిసి మన్నె విట్టల్, గొబ్బురు సాయి రెడ్డి ,మంద దత్తు, ఐకెపివివో మల్లేశ్వరి సాయిలు, అన్నం హను మాన్లు, గాండ్ల పెద్ద సాయిలు, గడ్డి సాయిలు , గాండ్లచిన్న సాయిలు, మాజీ వార్డ్ మెంబర్మన్నె నాగ భూషణం,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్శ్రీ నివాస్ రెడ్డి,ఏజియం:సతీష్ కుమార్ డివిజన్ మేనేజర్ శ్రీనివాస్ బ్రాంచ్ మేనేజర్:నవీన్కు మార్డవ్లెప్మెంట్ ఆఫీసర్లు,ఏజెంట్స్,స్టాఫ్, గ్రామ ప్రజలు, పాలసీదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి





## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మార్చి 19 లోగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు తమ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశం తీరు తెలిసేలా వీడియో, ఫోటోలు కవరేజ్ చేయాలని, రిజిస్టర్లు నిర్వహించాలని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ సిఈఓ రాష్ట్ర వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 లపై వివరించాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి 21లోగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. మార్చి 15న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫోటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో 1470 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రామారావు, హరికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కెవై ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, తరగతి గదులు, వంట శాల, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉ పాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

మహిళలు స్వయం ఉపాధితో మెలగాలని డిపిఎం ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్కూలు యూనిఫాం నియోజకవర్గ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఎలాంటి ఉపాధి లేకపోవడంతో చాలామంది ఆర్థికా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు కావున మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని సంపాదించుకోనీ మెలగాలని అన్నారు. గవర్నమెంట్ అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు సంబంధించిన మహిళలు ఏపీఎం కొమ్ము రాంబాబు, సి సి గాదరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు తప్పని సరిగా యుడిఐడి పొందాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులు తప్పనిసరిగా యునిక్ డిసెబిలిటి ఐడి కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, ఆర్ఎం ఓ భీష్మ లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మీ-సేవ ఆపరేటర్లకు సదరం నుండి యుడిఐడి బదిలాయింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుత సదరం సర్టిఫికెట్ కు బదులుగా యుడిఐడి పొందేందుకు అర్హులు పోర్టల్ మీ-సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి, యుడిఐడి కార్డు పొందాలని, ఈ విషయంపై గ్రామాలు, మండలాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి-2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యుడిఐడి పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులకు యుడిఐడి కార్డు పోస్టు ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందించడం జరుగుతుందని, ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో ఫించన్లు, ఇతర ప్రయోజనాలను పొందే విధాలను వివరించారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకొని యునిక్ డిసెబిలిటి ఐడి కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సెలవు కోరుతూ సిడిపిఓకు అంగన్వాడి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ సిడిపిఓ కి 17, 18, తేది ల లో కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ నందు రెండు రోజుల ధర్నా కార్యక్రమం లో పాల్గొనడానికి బాన్సువాడ ప్రాజెక్టులో ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సెంటర్లో బందు పెట్టి రెండు రోజుల కార్యక్రమ నికి సంపూర్ణ మద్దతు పలుకుతూ బేసరత్తుగా సమావేశంలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రాజెక్టు అధ్యక్షురాలు మహా దేవి ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యల పైన 23 డిమాండ్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటి యూ నాయకులు జె. రవీందర్, ఎండీ ఖలీల్, అరుణ, బాలమని, స్వరూప, తదితరులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ 15వ విడత సామజిక తనిఖీ



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రం లో గురువారం రోజు మండల కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ కి సంబందించిన 15 వ విడత సామజిక తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజ వేదిక గౌరవ జిల్లా డి. ర్. డి. ఏ పి డి సురేందర్ గారి ఆధ్వర్యంలో జరిగింది. తేదీ (01.04.2023) నుండి (31.03.24 )వరకు జరిగిన పనులు (272)అని, వీటి విలువ మూడు కోట్ల నాలుగు లక్షలు ఉంటుందని మరియు కూలీలకు ఇప్పటి వరకు రెండు కోట్ల యాబై ఒక లక్ష పంపిణి చేయడం జరిగింది అని తెలిపారు. మెటీరియల్ కోసం ఇప్పటి వరకు యాబై మూడు లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.కూలీలకు సక్రమంగా డబ్బులు అందయా,మెటీరియల్ కొనుగోలులో అవకతవకలు జరిగాయా అనే విషయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మహేష్,ఎం. పి డి. ఓ రాజేశ్వర్, ఎం. పి. ఓ లక్ష్మీనారాయణ, ఏ. పి. ఓ శృతి, ఇ. సి గణేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఫ్యూచర్ లైన్స్ స్కూల్లో హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ స్కూల్లో హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రియాంక స్వప్న మాట్లాడుతూ.హెూలీ పండుగను ఒక్కరిని ఒక్కరు రంగులు చల్లుకోని హెరీలీ పండుగను నిర్వహిస్తారన్నారు. హెూలీ విశిష్టతను విద్యార్థులకు వివరిం చారు.అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు, నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు.ఉపాధ్యాయినులు గౌతమి,లావణ్య, శ్రీలత, సంధ్య రాణి, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జాతీయ ఆరోగ్య సంస్థలో నూతనంగా మంజూరైన ఎంఎంయు యూనిట్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి నేరుగా ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ గురువారం ప్రకటనలో తెలిపారు. వైద్య అధికారి పోస్టునకు ఎంబిబిఎస్ పూర్తి చేసి, టిఎస్ మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, నర్సింగ్ అధికారి పోస్టుకు బి.ఎస్సి లేదా జిఎన్ఎం నర్సింగ్ కోర్స్ ధృవపత్రం, టిఎస్ మెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, లాబ్ టెక్నీషియన్ పోస్టుకు బి.ఎస్సి లేదా ఎంఎల్టి, డిఎంఎల్టి, ల్యాబ్లో 2 సంవత్సరాల అనుభవం, టిఎస్ పారామెడికల్ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉండాలని, పారామెడిక్ కమ్ అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఉండాలని తెలిపారు. మార్చి 15 నుండి మార్చి 19 వరకు కార్యాలయ పనివేళలలో అర్హులైన అభ్యర్థులు, దరఖాస్తుతో పాటు నిజ ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారి సంతకం చేసిన ధృవపత్రాల నకలు ప్రతులు స్వయంగా తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-1 బ్లాక్ మొదటి అంతస్తులో గల ఎఫ్-25లో గల జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. నోటిఫికేషన్, దరఖాస్తు ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్ లో, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసుబోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

TIMES OF VARTHA (14-03-2025)MADKA_times of varha main (13-2).qxd 3/14/2025 6:05 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-03-2025


# జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం

### జిల్లా వ్యాప్తంగా నిరసనలు, దిష్టి బొమ్మల దగ్ధం

### పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జీవన్ రెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార అహంకారానికి నిదర్శనమని ఆయన గురువారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ దుర్నీతిపై బయట ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లపాలు చేస్తున్నారని, అసెంబ్లీలో నిలదీస్తే సభ నుంచి గెంటేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డికి మాట్లాడేందుకు అవకాశం, ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి మైక్ ఇవ్వకుండా ప్రజల పక్షాన పోరాడేవారి గొంతు నొక్కడమే ఇందిరమ్మ రాజ్యమా అని జీవన్ రెడ్డి నిలదీశారు. సభలో మాట్లాడేందుకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వ బండారం బయట పడుతుందనే భయంతోనే ఇలాంటి అక్రమ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కింది బీఆర్ఎస్ సభ్యుల గొంతు కాదని, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతు అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో పోరాడుతామని ఆయన తెలిపారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు, దిష్టి బొమ్మలు దగ్ధం బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేంతవరకు సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు, కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను నిరసించాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలకి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లాం గ్రామం, మండలం బాన్స్వాడా లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో పాలిసి లు కట్టిన బసిరెడ్డి సుదర్శన్ రెడ్డి, టేకుల బస్వయ్య, తమ్మల సంగయ్య అనే మూగ్గరు వ్యక్తులు అనారోగ్యం కారణం గా సహజ మరణం చెందారు. వారికి గాను నామిని అయినా బసిరెడ్డి ఉమా గారికీ 9,33,700/- రు., టేకుల అనిత గారికీ 3,94,793/-రు., తమ్మల కిష్టవ్వ గారికీ 2,70,000/-రు.లు ను కంపెనీ ఎక్స్ క్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , ఏజీఎం గంగుల సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఎం శ్రీనివాస్ , ఏ యం నవీన్ కుమార్ , ఏ బి డి ఎం నాయిని శంకర్ , డివో అన్నం హన్మాండ్లు , బ్రాంచ్ ఎంప్లాయిస్, కంపెనీ డివో మిత్రులు, ఎస్ ఓ మిత్రులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతిలో హెూళీ నిర్వహించుకోవాలి

### మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్, డిఐజి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హెూలీ పండుగ పర్వదినాన్న ఎదుటివారికి ఇబ్బందులు కలిగించకుండా, మహిళల పట్ల మర్యాదగా ఉంటూ, సాంప్రదాయ పద్ధతిలో హెూలీ పండుగను నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్, డిఐజి గురువారం ప్రకటనలో సూచించారు. హెూలీ పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ, హెూలీ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానం కోసం శివారు ప్రాంతంలోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, వారిపై చర్యలు తప్పవని తెలిపారు. హెూలీ పండుగ జరుపుకునేందుకు కమిషనరేట్ పరిధిలో ముమ్మరంగా పాట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలను ఇబ్బందులు గురి చేసే వారిపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.

# సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి

### రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్, డిఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీస్ అధికారులు ఏదైనా సంఘటన జరిగిన తక్షణమే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే, విలువైన సమాచారం లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం ఆయన కమిషనరేట్లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి వారి వ్యక్తిగత జీవితానికి, సిబ్బంది జీవితాలకు విలువ ఇవ్వాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడి, దర్బార్ లాంటివి నిర్వహిస్తూ, ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్దగా ఉండి, పరిష్కరించాలన్నారు. క్రమశిక్షణ, నిబంధనతో కూడిన సరైన మార్గంలో విధులు నిర్వహించినప్పుడు గుర్తింపు వస్తుందని తెలిపారు. మంచి పని అనేది ఒకసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలని, మనం చేసే మంచి పని భవిష్యత్ తరాలు గుర్తించేలా చేయాలన్నారు. మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని, ఎవరినైనా తోడుగా తీసుకువెళ్లాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని, ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయాన్ని వృధా చేయడం పెద్ద తప్పు అవుతుందని తెలిపారు. సంకల్పం, నిబద్ధత గౌరవాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి






### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అద్భుతాలు సాధించగలరని అన్నారు. ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తెచ్చిందని, క్యాంటీన్ ల నిర్వహణ, యూనిఫాం లు కుట్టే బాధ్యతలను అప్పగించిందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా, మహిళా ఉద్యోగులు ఇంటి పనులు, ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను, వివిధ రంగాలలో ప్రముఖంగా సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా పౌర సంబంధాల అధికారిణి నార్ల పద్మశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్ పాల్గొన్నారు.

## హున్సాలో పిడిగుద్దుల ఆటకు పోలీసుల నిరాకరణ..

### సందిగ్ధంలో గ్రామ పెద్దలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ (బోధన్ )

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంహున్సాలో ఓ ప్రత్యేక క్రీడా కొనసాగిస్తారు హెూలీ పండుగ రోజున. తరతరాలుగా వస్తున్న ఈ క్రీడను నిర్వహించ కూడదు అంటూ ఇటీవల నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న అధికారి స్థానిక పోలీసులకు ఆదేశాలు జారిచేశారు. ఈ మేరకు బోధన్ ఎసిపి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు నోటీసులు పంపారు. హెూలీ పండుగ రోజున గ్రామంలో నిర్వహించే పిడుగులు ఆట నిర్వహించకూడదంటూ ఆ నోటీసులో వివరించారు. పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు ఈ పిడుగులు ఆట నిర్వించకూడదు అంటూ బోధన్ ఎసిపి నుంచిహున్సా గ్రామ పెద్దలకు గురువారం నోటీసులు అందినవి.హున్సాలో ప్రతి ఏటా హెూలీ పండుగ సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయం వద్ద ఇరువైపులా రెండు కర్రలు కట్టి ఆ కర్రలకు తాడు కట్టి, తాడుకు ఇరువైపులా గ్రామస్తులు ముఖ్యంగా యువత చేరోవైపు ఉంటూ ఒక అరగంటసేపు ఒకరిపై ఒకరు పిడుగులు గుద్దులు గుద్దుకుంటారు. దీంట్లో కొంతమందికి గాయాలైనప్పటికీ ఈ ఆట తరతరాలుగా నుంచి వస్తుంది. ఈ పిడిగుద్దుల క్రీడ నిర్వహించకుంటే తమ గ్రామానికి అయిష్టం పడుతుందని ఆ గ్రామస్తుల విశ్వాసం. అందుకే పోలీసుల అనుమతి తీసుకొని ప్రతి ఏటా ఒక అరగంట సేపు ఈ పిడుగుల ఆట నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం ఈ పిడుగుద్దుల ఆట నిర్వహించకూడదంటూ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య నుంచి ఆదేశాలు బోధన్ పోలీస్ శాఖకు చేరాయి. ఈ విషయంలో బోధన్ ఎసిపి ఆధ్వర్యంలో ఆ గ్రామ పెద్దలకు నోటీసులు పంపించారు. హెూలీ పండుగ రోజున ఇలాంటి పిడి గుద్దుల ఆట నిర్వహించకూడదని ఆదేశిస్తూ నోటీసులు జారి అయ్యాయి. ఈ విషయంలో ఒక వర్గం ఒక అరగంట సేపు ఆడుకుందాం.. ఇక పది నిమిషాలైనా ఆడుకునే అవకాశం వస్తుందో రాదో అని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా కామదహనం.. హెూళీ పండగ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





హెూలీ పండగను పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పలు గ్రామల్లో బుధవారం కామదహన కార్యక్రమం ఘనంగా నిర్వహించగా గురువారం హెూళి ని చిన్నా పెద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆయా కుల సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో భక్తి శ్రద్దలతో, సంప్రదాయబద్దంగా కామదహన కార్యక్రమం నిర్వహించారు.మనిషిలోని చెడు తొలగి వెలుగు వైపు పయనించాలని పలువురు పేర్కొన్నారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, జైతాపూర్, జంలం, పోచారం, బ్రాహ్మణ్ పల్లి, తదితర గ్రామాల్లో సార్గమ్మ దేవతా మూర్తులు కొలువై ఉండడంతో ఒకరోజు ముందుగానే హెలీ పండగను నిర్వహించడం ఆనవాయితీ,ఈమేరకు ఆయా గ్రామాల్లో బుధవారం రాత్రి కామదహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ప్రధాన వీదుల్లో ఏర్పాటు చేసిన కామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దహనం చేశారు.అలాగే గురువారం హెూలీ పండగను జరుపుకొన్నారు.పోచారం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కామదహన కార్యక్రమం,హెూళిని జరుపుకొన్నారు.ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగల్పాహాడ్, కుర్నపల్లి, ఒడ్డాపల్లి,ధర్మారం, బాపూనగర్, ఎమ్మెస్సీఫారం, ఠాణాకలాన్ ,ఏఆర్పీ క్యాంప్ తదితర గ్రామాల్లో గురువారం కామదహణం శుక్రవారం హెలీపండగ నిర్వహించగా,హెూళి పండగను ఉత్సాహంగా జరుపుకోవడానికి యువత,చిన్నా, పెద్ద సన్నాహాలు చేస్తున్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి రూ.250 కోట్లు నిధులు కేటాయించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మధ్యాహ్న భోజన పథకానికి రూ.250 కోట్ల నిధులు కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, ఉపాధ్యక్షులు చక్రపాణి, కార్యదర్శి పి. హనుమాన్లు హాజరయ్యారు.సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం పై రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారైనటు వంటి ఆకునూరి మురళి ఆధ్వర్యంలో కమిటీ వేసి రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం స్థితిగతులపై అధ్యయనం చేసి రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు ఆ రిపోర్టు సంబంధించిన అంశాలు బహిర్గతం చేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. కమిటీ రిపోర్టుకారంగా రాష్ట్రంలో 250 కోట్ల రూపాయల నిధులు కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల మొదటి వారంలో మధ్యాహ్న భోజన కార్మికులు పెట్టిన బిల్లులు చెల్లిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన వారానికి నాలుగు రోజులు గుడ్లు, నేటి పండ్లు, రాగి జావా, కూర గాయలు, పప్పులు భోజనం కై ప్రయత్నం చేయాలన్నారు. పై భోజనం పెట్టాలంటే ఒక విద్యార్థికి కనీసం రోజుకు 25 రూపాయల పైనే ఖర్చు అయ్యే అవకాశం ఉందని, కావున ప్రభుత్వం ప్రస్తుతం జరిగే బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన పథకానికి 250 కోట్ల బడ్జెట్ కేటాయించడంతో పాటు, ఎన్నికల హామీలో భాగంగా రూ.10వేల వేతనాన్ని అమలు చేయాలని, కార్మికు లందరికీ యూనిఫారం డ్రెస్ కోడ్ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల ఆందోళన చేస్తామన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభను జయప్రదం చేయండి

## జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఈనెల 15 న జరిగే గొర్రెపాటి మాధవరావు పుస్తక పరిచయ సభను జయప్రదం చేయాలని జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ, రిటైర్డ్ న్యాయమూర్తి వై. కృష్ణ గోపాల్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ గుట్టలో పత్రికా విలేకరుల సమావేశము జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెపాటి మాధవరావు తన జీవితాంతం మానవ హక్కుల కోసం, బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడారని, బాధితులకు కోర్టుల్లో కేసులు వేసి మాధవరావు నష్టపరిహారం ఇప్పించారని, మాధవరావు తన జీవితాంతం పీడిత ప్రజల కోసం, నిర్వాసితుల కోసం, ఆదివాసీల కోసం పోరాడారని చెప్పారు. ఎక్కడ హక్కుల హననం జరిగితే అక్కడ మాధవరావు ఉండేవారని, హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసే వారని తెలియజేశారు. మానవ హక్కుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ అనేక అంశాల మీద పుస్తకాలు వ్రాసి, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన మూడు బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు నమోదు చేసి బాధితులకి నష్టపరిహారం కోసం పోరాడి విజయం సాధించారని, ఈ కేసులు రాష్ట్ర చరిత్రలో సంచలనంగా మారాయని అన్నారు. నిజాంబాద్ నగరంలోని ద్వారక నగర్ కోటగల్లి, శ్రామిక నగర్ గూడెం తదితర చోట్ల పేద ప్రజలకు ఇండ్ల పట్టాల కోసం, న్యాయస్థానాల్లో పోరాడి విజయం సాధించారని చెప్పారు. ఈనెల 15న జరిగే సభలో విప్లవ మేధావి ప్రజా హక్కుల యోధుడు అమరుడుగొర్రెపాటి మాధవరావు సంస్మరణలో అనే పుస్తకాన్ని ప్రముఖ కవి, రచయిత హేచ్ ఆర్ కె సభకు పరిచయం చేస్తారన్నారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య, మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పిట్ల సరిత, జెసిఎస్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ పొద్దు పత్రిక సంపాదకులు బైసరాందాస్ ప్రసంగిస్తారల్ని వివరించారు. జంపాల ప్రసాద్ ట్రస్ట్ ట్రస్టీ, ప్రముఖ న్యాయవాది వి. సంఘం అధ్యక్షత వహిస్తారన్నారు. కావున మాధవరావు పుస్తక పరిచయ సభను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ అడ్వకేట్ పరుచూరి శ్రీధర్, అడ్వకేట్ గొంట్యాల రమేష్, గంగన్ అన్వేష్, పవన్ ప్రసాద్, మాధవరావు కూతురు మధుమిత తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా దానం

## జిల్లా జడ్జి సునీత కుంచాల

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**





ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమం అని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. స్థానిక జిల్లా కోర్టు చౌరస్తా ఆవరణలో కటకం లక్ష్మీనారాయణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ ఇంజనీర్ కటకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ సునీత కుంచాల హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాలలో కన్న గొప్పదానం అన్నదానమని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి 150 మందికి పైగా భోజన సదుపాయం కల్పించిన కటకం శ్రీనివాస్ ను అభినందించారు. ఇదివరకు వీరు జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, అందులో ప్రముఖంగా పేద మెరిట్ విద్యార్థులను గుర్తించి వారి ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందిస్తూ అందులో చాలా మటుకు ఇంజనీర్లు, డాక్టర్లుగా తీర్చడంలో కీలకపాత్ర పోషించారని, ఇలాంటి కార్యక్రమాలతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలు స్వతహాగా ఫౌండేషన్ తరపున ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ. వి. కృపాకర్ రెడ్డి, ఆర్. జగదీశ్వర్, రాజ్కుమార్ సుబేదార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, ఏ టి ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ పోరాటంతో దిగొచ్చిన ప్రెసిడెన్సీ విద్యా సంస్థల యజమాన్యం

## నగరంలో తొలగించిన హోర్డింగ్ లు

## జిల్లా విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలిపిన

## ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకత్వం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అధ్వర్యంలో ఈరోజు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిజాంబాద్ రూరల్ మండలంలోని (భారతి గార్డెన్) మాధవ నగర్ దగ్గర నూతనంగా నిర్మాణం చేస్తున్నా ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ (ఆరావళి క్యాంపస్) స్కూల్ పేరుతో విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తూ బిల్డింగ్ పూర్తి కాకముందే 50% ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను భాజప్తగా మోసం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా గత పది రోజుల నుంచి ప్రెసిడెన్సీ విద్యాసంస్థలకు వ్యతిరేకంగా రెసిడెన్సి విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్పందిస్తూ ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ (ఆరావళీ క్యాంపస్) స్కూల్ కు విద్యాశాఖ నుంచి అనుమతి లేనందున నగరంలోని ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో వున్న విద్యాసంస్థల ప్రకటనల బోర్డులను తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి తరపున ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ నగర ప్రజలకు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి తరపున ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ (ఆరావళి క్యాంపస్) కి విద్యాశాఖ నుంచి 2025 - 2026 సంవత్సరానికి సంబంధించిన ఎటువంటి పర్మిషన్ లేనందున మీ పిల్లలను ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ చేర్పించి మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని కోరుతున్నాం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు సుభోద్, నవీన్ కృష్ణ, శివాజీ, వంశీ పాల్గొన్నారు.

# బాన్సువాడ హనుమాన్ సాయి ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం




**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదీరిన హనుమాన్ సాయి ఆలయం ఆవరణలో గురువారం అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని బొమ్మెర హరిత శ్రీకాంత్ వారి ఆర్థిక సౌజన్యంతో చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. రాత్రికి పల్లకి సేవ, భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, కార్యదర్శి వనం అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, హనుమాన్ సాయి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ యాదవ్

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**




తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో పొత్తు ధర్మంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీకి ఒక ఎమ్మెల్సీ సీటును కేటాయించడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా యాదవ బిడ్డకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్సీగా నియమించినందుకు భారత కమ్యూనిస్టు పార్టీకి యాదవ సోదరుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యంతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఎక్కువగా ఉండడంతో వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాబోయే రోజుల్లో చట్టసభల్లో గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ వచ్చేటట్లు అలాగే యాదవ బిడ్డ గా వారి సమస్యలపై చట్టసభలలో తమ గొంతు వినిపించాలని కోరారు.

# విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఒక్క పూట బడులపై అధికారిక ఉత్తర్వులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**



తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఒక్క పూట బడులపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చింది. 2025 మార్చి 15వ తేదీనుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు,ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని వెల్లడించింది. 12:30 మధ్యాహ్న భోజనం అందిస్తారని తెలిపింది. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి. అయితే. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కొనసాగే పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో సూచించారు.

# ఎమ్మెల్సీ కవితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీగాల సోదరులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తో పాటు ఆయన సోదరుడు బిగాల మహేష్ గుప్తా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఆమె నివాస గృహంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో వీరు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఫ్లవర్ బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెల్మెట్ ధరించడం భారం కాదు.. బాధ్యత

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

హెల్మెట్ ధరించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని సదాశివనగర్ ఎస్సై రంజిత్ అన్నారు. సదాశివనగర్ మండల జాతీయ రహదారి 44 పై ఎస్సై రంజిత్ సిబ్బందితో కలిసి గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని కోరారు. లేని వాహన దారులకు జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహనదారులకు సూచించారు.




# మాలజ్పూర్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

## భారీగా తరలి వెళ్లిన కాయితీ లాభానా లంబాడిలు



**టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి**

మాద్యప్రదేశ్ రాష్ట్రంలోని బెటూల్ జిల్లా లోని మాలజ్‌పూర్‌లో ఉన్న గురు చందన్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో కాయితీ లాభాన్ లంబాడి లు భారీగా తరలివెళ్లి హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జరిగే హెూలీ వేడుకలకు వెళ్తామని వారు తెలిపారు. ఈ మహారాజ్ ఆశీస్సులతో మా కుటుంబం, పంటలు, పిల్లలు బాగుంటుందని నమ్మకం తో మేము ఇక్కడికి వచ్చి ఆట, పాటలు నృత్యలతో వేడుకలు జరుపుకుంటామని తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
14-03-2025


## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం..
## బోర్లం బసవేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





తెలంగాణ ఆడబిడ్డ, కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా కవితక్క నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ బోర్లం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆది బసవేశ్వర ఆలయం బోర్లం లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతుల గంగారం, దొంతుల నరసింహులు, గుజ్జరి బుజ్జన్న, జోగొల్ల హనుమాన్లు, యువ నాయకులు జగ్గ దిలీప్, దొంతుల రాజ్ కుమార్, బేగరీ సాయి, గుజ్జర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పండ్లు పండ్ల రసాల పంపిణీ....బోర్లం గ్రామంలో ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పుట్టినరోజు సందర్భంగా గ్రామ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి పాఠశాలలలో విద్యార్థులకు అరటి పళ్ళు , మ్యాంగో జ్యూస్ ను బోర్లం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. మొక్కలు నాటే కార్యక్రమం.కల్వకుంట్ల కవితక్క పుట్టినరోజు సందర్భంగా బోర్లం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద , గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో 50 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రీన్ చాలెంజ్ లో భాగంగా అతిత్వరలోనే గ్రామంలో 1000 మొక్కలు పెడతామన్నారు.

# ఈ భూ వివాదానికి కారకులు ఎవరు?



- ఈ భూమి ఇరువురు మాదే అంటున్నా వారికి న్యాయం చేయాల్సిన అధికారులెవరు.....?
- గిరిజన వితంతు మహిళ భూబి.!
- ఈ భూమి గిరిజన మహిళ దా...? లేక రెడ్ క్రాస్ సొసైటీ దా....?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

వృద్ధ వితంతు గిరిజన మహిళ కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ వారికి మధ్య భూ వివాద తగవు పెట్టిన రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఇకనైనా ఈ భూ వివాద సమస్యను పరిష్కరించాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ బి ఆఫీస్ సమీపంలో గల పట్టా భూమి సర్వే నెంబర్ 538/1 లో గల సుమారు 500చదరపు గజాల స్థలము ఇట్టి భూమి పట్టేదారులైన భువనగిరి రవీంద్ర గుప్తా అమర్నాథ్ గుప్తా కనక శేఖర్ గుప్తా రంగయ్య గుప్తా తదితరులు అమ్మగా భవాని నగర్ తండాకు చెందిన డుంగ్రోత్ భూబి అనే గిరిజన వృద్ధ వితంతు మహిళ 2002 సంవత్సరంలో నాటి ఎమ్మార్వో కార్యాలయం నుండి పట్టా భూమి 538/1 గా ధ్రువీకరణ పత్రమును సబ్ రిజిస్టర్ కార్యాలయానికి జారీ చేసి పంపగా వీటి ఆధారాలతో డబ్బులు పెట్టి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది.ఆ తరువాత 2012 సంవత్సరంలో ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా నాడు ఎల్ఆర్ఎస్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.అంతేకాకుండా 2012లోనే ఇంటి నిర్మాణ అనుమతి కూడా ఇచ్చారు.ఈ క్రమంలో గత



కొంతకాలంగా రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు 551 సర్వే నెంబరు పేరా భూమిని సర్వే చేసి రెవెన్యూ అధికారులు కేటాయించినట్లు చెబుతూ వారి ప్రతినిధులు వస్తు నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ కార్యాలయానికి వచ్చి తమ గోడు విన్నవించుకున్నారని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి తెలిపారు. డుంగ్రోత్ భూబికి సంబంధించిన స్థల కాగితములు, ఇంటి స్థలంలో సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించి నాడు రెవిన్యూ అధికారులే పట్టా భూమి అని చెప్పి అదేవిధంగా స్వయంగా మున్సిపల్ రెవిన్యూ అధికారులే ఎల్ ఆర్ ఎస్ ఉత్తర్వులు, ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చారు. నాడు ఒక రిపోర్ట్ నేడు మళ్లీ ఇప్పుడు రెవిన్యూ అధికారులు మరొక సర్వే రిపోర్టు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు ఇచ్చినందు వల్ల ఈ భూవివాదం ఏర్పడిందని సిపిఐ పార్టీ భావిస్తున్నానని తెలిపారు.అంటే అధికారులు చేసిన చర్యల వల్లనే ద్వంద రిపోర్టుల వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైందని వాస్తవాలను పరిశీలించి గిరిజన వృద్ధ వితంతు మహిళ తన యొక్క భూమిని అన్ని విధాల అనుభవించేందుకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని ఆమెకు అన్యాయం చేయరాదని సిపిఐ ప్రభుత్వాన్ని కోరుతున్నదని ఈ వివాదానికి తక్షణమే పరిష్కారం చెప్పవలసిన బాధ్యత రెవిన్యూ,మున్సిపల్ అధికారుల మీద ఉన్నదని అదే విధంగా రెడ్ క్రాస్ సంస్థ ప్రజాహిత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించే సంస్థ అని అలాంటి సంస్థకు ఇలాంటి వివాదాస్పద భూమి ఇవ్వడం సమంజసం కాదని రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కూడా వాస్తవాలను పూర్వాపరాలను పరిశీలించి పరిగణలోకి తీసుకొని వివాద పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డుంగ్రోత్ గోపి నాయక్ సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకన్న,జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్,నాయకులు డొనికిని రమేష్,గాదం శ్యాం,ప్రసాద్ తండా శ్రీనాథ్ కుటుంబ సభ్యుల భూమి లలిత శోభ శ్రీనివాస్ లక్ష్మీప్రసన్న పండు మధు యాకు కల్పన గోపి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ కోర్సులలో
## ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని వెనుకబడిన తరగతుల యువతీ,యువకులకు డ్రైవింగ్ కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం నాయక్ గురువారం ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ తరగతుల ఆర్థిక సంస్థ చే హైదరాబాద్, హకీంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నుండి హెచ్ఎంవి,ఎల్ఎంవి డ్రైవింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని,38 రోజుల శిక్షణ పూర్తి అయిన తరువాత సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మనెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుందని తెలిపారు.హకీంపేటలోని టిఏ అండ్ జెడ్ఎస్టిసి (టిజిఆర్టిసి) చే అభ్యర్థులకు ఉచిత భోజనం,వసతి సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎల్ఎంవి కొరకు 18 నుండి 45 సంవత్సరాల వయస్సు,హెచ్ఎంవి కొరకు 20 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉండి, 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండి,ఆధార్ కార్డు,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలి),పాస్ పోర్ట్ ఫోటోలతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎఫ్-5లో గల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో మార్చి 15 నుండి మార్చి 31 వరకు కార్యాలయ పనివేళలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పోచారం రైల్వేగేటు మూసి వేసిన రైల్వే అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం వద్దగల రైల్వే గేటును గురువారం నుండి మూసి వేశారు.గతంలో ఈ రైల్వేగేటును ఇలాగే శాశ్వతంగా మూసి వేస్తామనడంతో ఈమార్గం గుండా ప్రయాణం సాగించే పోచారం గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించి నిరసనలు వ్యక్తం చేసారు.ఈ రైల్వేగేటు మూయవద్దని ఆందోళనకు దిగడంతో పాటు ఎంపీ అరవింద్ కు విన్నవించడంతో, ఎంపీ ఆదేశాల మేరకు రైల్వే అధికారులు ప్రయత్నం విరమించారు.తిరిగి ప్రస్తుతం అండర్ పాస్ రహదారి నిర్మాణం ఈ మార్గాన్ని ఈగేటును మూసి వేశారు.ఈమార్గం గుండా ప్రయాణించే వారు ఇకనుండి



దూపల్లి గేటు నుండి తమ ప్రయాణాలు కొనసాగించాలని రైల్వే అధికారులు తెలిపారు.ఈ అండర్ పాస్ మార్గం



నిర్మాణానికి సంవత్సర కాలం పట్టే అవకాశా ముందని దీనికి ప్రజలు సహకరించాలని రైల్వే అధికారులు కోరారు.

# వరి గోస...పంటలకు నీరు లేక ఎండుతున్న వరి...



### సాగునీరు ఇవ్వాలని అన్నదాతలు వేడుకోలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి/ రెంజల్

వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు ఈ సీజన్లో పడిన కష్టం నష్టంగా మారేలా ఉంది.పచ్చని పొలాల్లో భూమికి పచ్చని పందిరి వేసినట్లు ఉండే వరి పంటలు భూగర్భజలాలు అడుగంటుతుండటంతో, కెనాల్ల ద్వారా సాగునీరు అందక



పచ్చని పైర్లన్నీ, భూములు నెర్రెలు వారుతున్నాయి.బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలం నీలా గ్రామ శివారులో పసుపు వాగు ఆయకట్టు క్రింద వరి పంటలన్నీ సాగునీరు లేక ఎండు ముఖం పట్టాయి.వ్యవసాయానికి మూలాధారమైన నీరు లేక సాగు చేసిన రైతులకు కన్నీరు మిగులుతోందని ఈ సందర్భంగా రైతులు వాపోతున్నారు.చేసిన కష్టంతో పాటు పెట్టిన పెట్టుబడి కూడా వృథాగా మారుతోందని, కొన్ని చోట్ల



సాగునీరు అందక ఎండుతున్న పొలాలను కాపాడుకునేందుకు కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.అలా చేసినా పూర్తి స్థాయిలో నీరందక పొలాలు ఎండిపోతున్నాయి. పంట చేతికందక పోవడంతో రైతులు వరి కంకులను కోసి గేదెలకు వేయాల్సి వస్తదని పేర్కొంటున్నారు. పంటలపై ఆశలు వదులుకొని అటువైపుగా వెళ్లడం లేదని పేర్కొంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన
## హామీని నిలబెట్టుకోవాలి

### 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రిలే నిరాహార దీక్షలు

### ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ

వర్ధన్నపేట,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ కోరారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన మూడో రోజు కొనసాగాయి. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ హాజరై, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ప్రస్తుతం ప్రకటించిన ఉద్యోగాలను ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే ఈ ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గజవెల్లి ప్రభాకర్ చిందు, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు చాడ కర్ణాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వల్లందాస్ లక్ష్మణ్ మాదిగ, ముత్యాల సులేందర్ మాదిగ, కట్రాల గ్రామ అధ్యక్షులు ఎడ్ల విష్ణు మాదిగ, ఎమ్మార్పీఎస్ దమ్మన్నపేట గ్రామ అధ్యక్షులు ఎర్ర రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంటాల సారయ్య మాదిగ, పసునూరి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా
## ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంతో పాటుపలు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని మంగల్పహాడ్ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ నాయకులు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ...ఎంపీ కవిత ఇలాంటి జన్మదినాలను మరెన్నో జరుపుకోవాలని,ఆభగవంతుడు ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.అలాగే మండల బిఆరెస్ నాయకులు రవీందర్ గౌడ్, సురేష్ గౌడ్, తెలంగాణా శంకర్ మంగల్ పాడ్ సురేష్, శేఖర్ రాజు, నరేందర్ రెడ్డి, తారచంద్ లు ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్ళి పుష్ప గుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు బిఆరెస్ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
14-03-2025




# పంథిని గ్రామ చెరువు నాలా కబ్జాకు గురి

## గ్రామస్తులు, రైతుల ఆరోపణ.. నాలా ప్రత్యక్షంగా కనపడుతుంది.. కానీ రెవెన్యూ రికార్డు మ్యాపులో లేదు : రెవెన్యూ ఏడీ శ్రీనివాస్

ఐనవోలు,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

గ్రామ చెరువు నాలా కబ్జాకు గురైందని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తుంటే ఈ నాలా కంటికి అగుపడుతుంది కానీ రికార్డుల్లో లేదని రెవెన్యూ అధికారులు చెప్పడం పలు సందేహాలకు తెరలేపుతుంది. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామ సరిహద్దులో జాతీయ రహదారి ఎన్ హెచ్ 563 ఆనుకొని ఉన్న బ్రిడ్జి క్రింది నుండి గ్రామం నుండి వచ్చే వరద నీరు వెళ్ళేది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ నాలా ఇరువైపులా ఆక్రమణకు గురికావడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీటి వరద పెరిగి కాలువ నుండి వరద వెళ్ళలేక నీరు ఎక్కువై జాతీయ రహదారిపై నీరు చేరి రోడ్డు పై నుండి వెళ్లడం వలన రోడ్డుపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి వరద ఉధృతి పెరిగి, రెండు మూడు రోజులు ట్రాఫిక్ సమస్య తలెత్తిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఈ కాలువ పక్కన నూతన నిర్మాణాలు చేపట్టడంతో గ్రామంలోని కొందరు నిర్మాణాన్ని ఆపేయాలని, కాలువను వెడల్పు చేయాలని ఉన్నతాధికారులకు తెలపడంతో సర్వే చేసిన అధికారులు ఆక్రమణకు గురైన ప్రదేశంలో నాలా కంటికి అగుపడినా కొంత దూరం రికార్డులలో నాలా వున్నట్లు నమోదు కాలేదని రెవెన్యూ అధికారులు చేతులెత్తేయడంతో ఎక్కడి సమస్య అక్కడే మిగిలిపోయింది. గురువారం సర్వే చేసిన జిల్లా రెవెన్యూ ఎడి శ్రీనివాస్, ఎమ్మార్వో విక్రమ్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమస్య తమది కాదని, ఇరిగేషన్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని తెలపడంతో గ్రామంలో గందరగోళ



నాలా సమస్యపై వివరణ ఇస్తున్న రెవెన్యూ ఏడి శ్రీనివాస్

వాతావరణం నెలకొంది. సమస్య పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు ఎటు తేల్చలేని అయోమయ పరిస్థితిలో పడ్డారు. నాలా ప్రక్కన నూతన నిర్మాణాలు చేయడం వలన వర్షపు నీరు నాలా ద్వారా సక్రమంగా వెళ్ళదని ఒక వర్గం వాదిస్తుంటే, నాలాని ఆక్రమించిన వారి భూమిని సర్వే చేసి హద్దులు పెట్టడం వలన నాలా వెడల్పు పెరిగి, నాలా ను ఆక్రమించిన అసలు దోషులు ఎవరనేది బయట పడుతుందని మరో వర్గం వాదిస్తుంది. ఈ గ్రామ సమస్య చిలికి చిలికి పెద్ద సమస్యగా మారి గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా ఉందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గందరగోళ వాతావరణంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచారంతో ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాసు తమ సిబ్బందితో వచ్చి అక్కడ ఆందోళన వ్యక్తం చేస్తున్న ఇరు వర్గాలను అక్కడి నుండి పంపించారు. ఏది ఏమైనా సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి సరైన నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం వలన వర్షాకాలంలో భారీ వరదల వలన గ్రామంలోని కొన్ని గృహాలు, పంట పొలాలు ముంపుకు గురవుతాయని, వరద ఉధృతి వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పాలకులు, అధికారులు స్పందించి, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రశాంత్, ఆర్ ఐ రాణి, మండల సర్వేయర్ సూరజ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వామపక్షాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అజంజాహి మిల్ కార్మిక భవనం కూల్చివేత పై విచారణ ప్రారంభించిన జాతీయ ఎస్సీ కమిషన్

వరంగల్,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



అజంజాహి మిల్ కార్మిక భవన కబ్జాపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశానుసారం వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ మొదలైంది. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ వడ్డేపల్లి రామచందర్ వరంగల్ నగరంలో పర్యటించిన సమయంలో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ విచారణ చేయాలంటూ కలెక్టర్ ను ఆదేశించిన నేపథ్యంలో వరంగల్ తహసిల్దార్ ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. విచారణకు వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, అజంజాహి కార్మిక నాయకులు తహసిల్దార్ ఎదుట హాజరై, కార్మిక భవనానికి సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించారు. అనేకమంది దళిత కార్మికులు, కార్మిక భవన పరిరక్షణ సమితి నాయకులంతా కలిసి వరంగల్ తహసిల్దార్ అడిగిన సమాచారంతో పాటు కార్మిక భవనం యొక్క ఆధారాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించి తమకు తగిన న్యాయం చేయాలని వరంగల్ తహసిల్దార్ ద్వారా జాతీయ ఎస్సీ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు కార్మికుల సమావేశాలు సభలకు వేదికైన అజంజాహి కార్మిక భవనాన్ని తప్పుడు పత్రాలతో కబ్జా చేసి భవనాన్ని కూల్చడాన్ని ఖండించారు. తప్పుడు పత్రాలతో కబ్జా చేసిన నరేష్ రెడ్డి భవనాన్ని కూల్చిన నమఃశివాయ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో ఐఎఫ్టియు వరంగల్ జిల్లా కన్వీనర్ గంగుల దయాకర్, కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ కౌనతం కృష్ణ, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్, అజంజాహి మిల్ కార్మికుడు కన్వీనర్ అకెనా వెంకటేశ్వర్లు, బీజేపీ నేత సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్, బదిలీ కార్మిక సంఘం యూనియన్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యశోద, బాస్కుల హరినారాయణ, గుత్తికొండ రవి, పల్లకొండ సుధాకర్, కొంపెల్లి ప్రవీణ్, ఆరోగ్యం, కొమ్ముల సందీప్, కంచర్ల విజయ్, తగరం బాబు, నలిగంటి నర్సింగం, వీరస్వామి, దళిత, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం..

### 16 మందికి 16మంది విద్యార్థుల ఉత్తీర్ణత

వర్ధన్నపేట,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించారు కాకతీయ స్కూల్ విద్యార్థులు. ఇటీవల జరిగిన 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఘనత సాధించటానికి ఉపాధ్యాయుల కృషి చాలా ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అన్ని విధాల సహకరించారని తెలిపారు. గతంలో కూడా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాకతీయ స్కూల్ కి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, అరవింద్, శివుడు, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్ హాస్యాస్పదం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై కామెంట్స్ చేయడం హాస్యాస్పదమని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. అందులో ఎర్రబెల్లి దయాకర్ రావు మీరు ఐదు సంవత్సరాలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. అప్పుడు మీరు గ్రామ పంచాయతీలకు అందులో అప్పుడున్న సర్పంచులకు సకాలంలో బిల్లులు చెల్లించక పోయే సరికి అప్పటి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు బంగారం కుదువపెట్టి వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుండి అధిక వడ్డీలకు అప్పులు చేసి వారు పనులు చేశారని, వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోయే సరికి బంగారం విడిపించలేని పరిస్థితి, వడ్డీలు కట్టలేక అసలు మిత్తి కలిపి భారంగా మారి సదర్ సర్పంచులు ఎవరైతే ఉన్నారో వారు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అప్పటి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి దాపురించడానికి కారకులు బిఆర్ఎస్ పార్టీ కాదా..? అని దయాకర్ రావును ప్రశ్నించారు. వారి ఉసురు మీ నాయకుడు కేసీఆర్ కు, మీకు తగులుతుందని, వారి ఉసురు పోసుకుంది మీరు కాదా...? ఇప్పుడు మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. కనీసం గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయిన వాటికి ప్రోత్సాహకంగా ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ రూ.25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి 25 పైసలు ఇచ్చిన పాపానపోలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో అప్పటి సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన బిల్లులేవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.691 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని కేసిఆర్ ప్రభుత్వంలో కార్మికులు రెండు నెలలు నిరాహార దీక్షలు చేసినా కనికరించలేదు. మీరు (దయాకర్ రావు), మీ కేసిఆర్. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ఏ ఉద్యోగికి అయిన ప్రతి నెల1నుండి 5 వ తేదీ లోగా వేతనాలు ఇస్తున్నారు, 2014 లో రాష్ట్రం ఏర్పడినపుడు రూ.16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉంటే కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిపోతే, రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి నెల రూ.7 వేల కోట్ల వడ్డీలు కడుతూ క్రమ పద్ధతిలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. నేడు బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం రూ.6000 వేల కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని, 55 ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు రూ.11 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అంటే రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో సుపరిపాలనను అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనుగడ కోసం మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తుడుచుక పెట్టుకపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

వరంగల్,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన, జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా కవిత జన్మదిన వేడుకలు నిర్వహించారు. కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ చే కేక్ కట్ చేపించి, వృద్ధులు వికలాంగులు బాటసారులకి, ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని, కేక్ పంచారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి, సందీప్, నాగపూరి రమేష్, బబ్లు, సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్, పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు, మాజ్, రబ్బానీ, సుకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ లో 17 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో9 మంది తలలపై రూ. 24 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పిఎఫ్ పోలీస్‌ల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్టు తెలిపారు. దినేష్ తలపై రూ. 8 లక్షలు, జ్యోతి పై రూ. 5 లక్షల వంతున రివార్డు ఉన్నట్టు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ. 5 లక్షలు, మరో ఆరుగురిపై రూ. లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హోదాల్లో చురుకుగా ఉన్నవారేనని చెప్పారు. వీరి లొంగుబాటు వెనుక డిస్ట్రిక్ట్ రిజర్వు గార్డు, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ , సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలకపాత్ర పోషించినట్టు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం, వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్టు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్ (యువర్ గుడ్ విలేజ్ ) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య

వర్ధన్నపేట,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య డిమాండ్ చేశారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి సందర్భంగా ఈ మాసాన్ని మహనీయుల పవిత్ర మాసంగా చేపట్టి ప్రభుత్వం, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. మార్చి 15వ తేదీన బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతితో ప్రారంభమై, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతితో ఈ మాసం ముగుస్తుందని, మార్చి 15న కాన్షిరామ్ జయంతి ఏప్రిల్ 5న బాపు జగ్జీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, భాస్కర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
14-03-2025


## ఆదుకోండి..



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కొలుపుల రాజశేఖర్ ఇటీవల ఫిడ్స్ తో మృతిచెందారు. మృతునికి తల్లిదండ్రులు గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు మృతుని అంత్యక్రియల కోసం గ్రామస్తులు అందరూ కలిసి దాతలు సేకరించి అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భూమి లేదు.. రేగుల ఇల్లు తినడానికి తిండి లేని పరిస్థితి ఇంటి కుటుంబాన్ని వారు పోషిస్తున్నారు. మృతుని భార్య సువాసినికి, హర్షవర్ధన్, కార్తీక్, ఇద్దరు కుమారులు ఉన్నారు.వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుచున్నారు. ఈ యొక్క గూగుల్ పే, ఫోన్ పే ద్వారా ఈ నెంబర్‌కు దాతలు డబ్బులు ఈ యొక్క నంబర్‌కు పంపగలరు 994988 7250 ప్రభుత్వం, గ్రామస్తులు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

## భగ్గుమన్న బిఆర్ఎస్

**125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నేతల నిరసన**

**నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపు ఉద్దేశపూర్వకంగానే**

**జగదీశ్‌పై సస్పెన్షన్ వేటు ఆయన ఒక్కపొల్లు మాట**

**మాట్లాడలేదు : కెటిఆర్ చరిత్రలో ఇది చీకటి రోజు :హరీశ్**

**సస్పెన్షన్ సర్కార్ కుట్ర :**

**జగదీశ్ బిఆర్ఎస్ నేతలను తెలంగాణ భవన్‌కు తరలించిన పోలీసులు**

హైదరాబాద్ : రాష్ట్ర శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారా వు విమర్శించారు. అనని మాటల్ని అన్నట్టుగా చెప్పి అబద్దా ల ఆధారంగానే ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డిని కాంగ్రెస్ ప్ర భు త్వం సస్పెండ్ చేసిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశా ల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు చర్చకి వస్తాయనే భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ తరువాత బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలతో కలిసి 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా శుక్రవారం అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు జరుపుతామని వెల్లడించారు. ఉభయ సభల్లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీష్ రెడ్డిని కుట్రపూరితంగానే ప్రభుత్వం సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు. అటు మంత్రులు ఇటు కాంగ్రెస్ శాసనసభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ ప్రసంగానికి అంతరాయం కలిగించినా కూడా ఆయన ఏమాత్రం సంయమనం కోల్పోలేదని చెప్పారు. ఎండిపోతున్న పంటలు, అధోగతిపాలైన వ్యవసాయం,రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ,పడని రైతుబంధు, అమలుగాని ఆరు గ్యారెంటీలు, 420 హామీల వాగ్దాన భంగం మీద ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే తట్టుకోలేని ప్రభుత్వం జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేసిందన్నారు. ఆయన ఎక్కడా అన్ పార్లమెంటరీ పదాలు వాడలేదని స్పష్టం చేశారు. ఒక తండ్రిగా ప్రతిపక్ష నాయకుల హక్కులు కాపాడాలని ఆక్రోశం వ్యక్తం చేశారే కాని ఎక్కడా స్పీకర్‌ను అగౌరవపరచలేదని వ్యాఖ్యానించారు. వాస్తవం ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తనకు అలవాటైన నియంతృత్వ పోకడలతో ఐదు గంటలు సభను వాయిదా వేసి ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు ఈ చర్య తీసుకున్నారని కెటిఆర్ మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయమన్న కెసిఆర్ ఆదేశాలతో స్పీకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని కలిసి మూడ్ ఆఫ్ ది హౌజ్ తెలుసుకోవాలని తాము చేసిన సూచనను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. జగదీష్ రెడ్డిని కనీసం వివరణ కూడా అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండానే సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దురంహకారానికి నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేడు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపు : కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కెటిఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటల విషయాలు చర్చకి వస్తాయన్న భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి మూటలు పంపడం మీద తప్ప పేదలకు మంచి చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ లేదన్న సంగతి ప్రజలకు కూడా అర్థమైందన్నారు. భవిష్యత్తులో తప్పకుండా కాంగ్రెస్‌కు ప్రజాకోర్టులో శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఒక గొంతు నొక్కినంత మాత్రాన ఏదో సాధించామని భ్రమ పడతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార నియంత్రత పోకడలకు వ్యతిరేకంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపునిచ్చారు.

శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరు : జగదీష్‌రెడ్డి

శాసనసభలో ఏం జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాల ప్రసంగాలను ప్రసారం చేయట్లేదని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిజాలు దాయాలనుకోవడం సాధ్యం కాదని చెప్పారు. శాసనసభలో తాను అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేయలేదని, శాసనసభ హుందాతనం తగ్గించేలా మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. స్పీకర్ అధికారులు, విధులేంటో తనకు తెలుసు అని స్పష్టం చేశారు. స్పీకర్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడలేదని తెలిపారు. తాను స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడలేదని, ప్రభుత్వాన్ని నిలదీసేలా మాట్లాడానని వివరించారు. తన సస్పెన్షన్ అనేది భయపెట్టే అంశం కాదని, ఇవేమీ తమని ఆపలేవని చెప్పారు. మరింత బలంగా గొంతు వినిపిస్తామని, శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసింది –: మాజీ మంత్రి హరీష్ రావు

కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు అని, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌తో గొంతు నొక్కడం అని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్‌ను ప్రతిపాదించినప్పుడు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పిందని, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పార్టీ పేరు పెట్టింది కెసిఆర్ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 10 లక్షల దళిత బంధు పథకం ప్రవేశపెట్టింది కెసిఆర్ అని చెప్పారు. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని కాంగ్రెస్ పార్టీ దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు.

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్


(మొదటి పేజీ తరువాయి)..



తప్పుపడుతూ దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చుంటే ఓర్వలేకే జగదీశ్‌రెడ్డి ఇలాంటి ఏకవచన సంభోదంతో జుగుప్సాకర వ్యాఖ్యలు చేస్తున్నారనీ, ఆయన్ని సభ నుంచి సస్పెండ్ చేయాలని కేకలు వేశారు. దీనితో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఉదయం 11.35 నిముషాలకు సభను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభలోకి రాగానే కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. సభాధ్యక్ష స్థానాన్ని ఏకవాక్యంతో సంభోదిస్తూ, స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు. దళితుడైన స్పీకర్‌కు జరిగిన అవమానంగా దాన్ని పరిగణిస్తున్నామని చెప్పారు. అనంతరం మరో కాంగ్రెస్ సభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ దళిత స్పీకర్‌ను జగదీశ్‌రెడ్డి అహంకారపూరిత భాషతో, అభ్యంతరకర బాడీలాంగ్వేజ్‌తో దూషించడం సరికాదన్నారు. గతంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్నారనీ, డిప్యూటీ సీఎంగా ఉన్న దళిత రాజయ్యను అవమానిస్తూ ఆ పదవి నుంచి బర్తరఫ్ చేశారని గుర్తుచేశారు. సభలో దళిత సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల శామ్యూల్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో దళితమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కూడా బీఆర్‌ఎస్ అవమానించిందన్నారు. అనంతరం మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి దురహంకారంతో జుగుప్సాకరంగా, ఏహ్యాభావంతో మాట్లాడారని అన్నారు. కొన్ని వర్గాలు, కొన్ని కుటుంబాలకే గౌరవం అంటే కుదరదని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ను అకారణంగా వారి పదవీకాలం ముగిసేవరకు శాసనసభ నుంచి సస్పెండ్ చేసిన అంశాన్ని ప్రస్తావించారు. బీఆర్‌ఎస్ సభ్యులకు ఆపార్టీ అధినేత కేసీఆర్ శాసనసభాపక్ష సమావేశంలో ఇవే నేర్పించారా అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సభాపతిని ఆ హెూదాలో చూడలేక, ఇంకోరకంగా చూస్తున్నారని విమర్శించారు. కఠిన నిర్ణయం తీసుకోవాలనీ, జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యల్ని ఎథిక్స్ కమిటీ పరిశీలన చేసి ఆయన పదవీకాలం ముగిసేవరకు సభ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం శాసనసభావ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ శాసనసభ గౌరవాన్ని కాపాడటం సభ్యులుగా అందరి బాధ్యత అనీ, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు. స్పీకర్ దీన్ని ఆమోదిస్తూ జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్టు ప్రకటించారు. అనంతరం గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డికి అవకాశం ఇచ్చారు. ఆ సమయంలోనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వెళ్లిపోయారు.

# అవి భూదాన బోర్డు భూములే

హైదరాబాద్ : మహేశ్వరం మండలం నాగారంలోని 50 ఎకరాల భూమి భూదాన బోర్డుదేనని రాష్ట్ర సర్కార్ హైకోర్టుకు తెలిపింది. సర్వే నెం.181, 182లోని దాదాపు 50 ఎకరాల భూమిపై ఆ బోర్డు విచారణ పూర్తి చేసిన వివరాలు ఇచ్చేందుకు రెండు వారాల సమయం కావాలంటూ భూదాన్‌బోర్డు కాంపిటెంట్ అథారిటీ ఆఫీసర్ హెూదాలో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ కౌంటర్ పిటిషన్ వేశారు. సర్వే నెంబరు 182లో 10 ఎకరాలు ఖాదర్ ఉన్నీసాకు చెందినదంటూ నాటి కలెక్టర్ అమోరుకుమార్, డీఆర్‌వో జ్యోతి తేల్చడంపై వాళ్లపై చర్యలు తీసుకోవాలన్న ఫిర్యాదును ఖాతరు చేయలేదంటూ నవాబ్ ఫరూఖ్‌ఖాన్ పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి సమగ్ర నివేదిక ఇవ్వాలని గతంలో ఆదేశించారు. భూదాన్ బోర్డు భూములకు సంబంధించి సింగిల్ జడ్జి ఉత్తర్వులపై కొందరు లబ్ధిదారులు అప్పీల్ పిటిషన్ వేశారు. వీటిని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజరుపాల్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ తదుపరి విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది.



### యావజ్జీవ శిక్ష రద్దు

ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో 2014 ఫిబ్రవరి 20న కార్తీక్ హత్య కేసులో జిల్లా కోర్టు షంషేర్ ఖాన్‌కు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ కె సురేందర్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ సమర్పించిన వివరాలకు పొంతన లేదన్నారు. సాక్షుల వాంగ్మూలాలు సందేశాలను రేకెత్తిస్తున్నాయని చెప్పారు. పలు సందేహాస్పదంగా ఉన్నందున కింది కోర్టు విధించిన యావజ్జీవశిక్షను రద్దు చేస్తూ తీర్పు ప్రకటించారు.

### బంగారం విడుదలకు హైకోర్టు నిరాకరణ

అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ 2011లో సీబీఐ కేసు దర్యాప్తులో భాగంగా గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమారుడు, కుమార్తెల బంగారాన్ని సీజ్ నుంచి విడుదలకు హైకోర్టు నిరాకరించింది. సుమారు 58 కిలోల బంగారు నగలు, బాండ్లు, క్యాష్ రిలీజ్ చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె బ్రాహ్మణి, కొడుకు కిరిటీరెడ్డి వేసిన పిటిషన్‌ను జస్టిస్ లక్ష్మణ్ కొట్టేస్తూ తీర్పు చెప్పారు. సీబీఐ కేసు విచారణలో ఉన్నందున జప్తు చేసిన వాటిని విడుదలకు ఉత్తర్వులు ఇవ్వలేమన్నారు.

### కెటీఆర్‌పై ఎన్నికల కేసు కొట్టివేత

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ఎం.గోపాల్‌లకు ఊరట లభించింది. ముషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాణసంచా కాల్చడంతోపాటు ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆనాటి ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు వాళ్లిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వీటిని కొట్టేయాలంటూ వాళ్లు వేసిన పిటిషన్లను అనుమతిస్తూ జస్టిస్ లక్ష్మణ్ తీర్పు చెప్పారు.

### మేడిగడ్డ సందర్శనకు అనుమతి అవసరమా? :

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

మేడిగడ్డ బ్యారేజీని సందర్శించడానికి అనుమతులు అవసరమా? అని రాష్ట్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అనుమతి ఇవ్వాలంటే దానికి చెందిన నిబంధనలను తెలియజేయాలని ఆదేశించింది. అధికారిక రహస్యాల చట్టం కింద ఒక ప్రాంతాన్ని నిషేధిత జాబితాగా ప్రకటించాలంటే కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సింటుందని గుర్తు చేసింది. మేడిగడ్డకు సంబంధించి కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను అందజేయాలంది. ఈ కేసులో నమోదు చేసిన 8 మంది సాక్షుల వాంగ్మూలాలను సమర్పించాలంది. విచారణను 18కి వాయిదా వేసింది. మేడిగడ్డ సందర్శన సందర్భంగా అనుమతుల్లేకుండా డ్రోన్ వినియోగించారంటూ గత ఏడాది జులై 29న మహదేవపూర్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్కసుమన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. పిటిషనర్ లాయర్ వాదిస్తూ, కేసు నమోదు చేయడంలో జరిగిన జాప్యానికి కారణం చెప్పలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కేటీఆర్ ఇతర బీఆర్‌ఎస్ నేతలు సందర్శించారంటూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వలీషేక్ ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు అయ్యిందన్నారు. అధికారిక రహస్యాల చట్టం కింద నిషేధిత ప్రాంతంగా ప్రభుత్వం చెబుతోందనీ, ఇలా నిషేధిత జాబితా ప్రాంతమైతే కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వాల్సివుందన్నారు.. మేడిగడ్డ రిజర్వాయరులో తగినంత నీరు ఉన్నప్పటికీ విడుదల చేయకపోవడంపై కేటీఆర్ తదితరులు సందర్శించారనీ, ఇదేమీ నేరం కాదని చెప్పారు. పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ మేడిగడ్డ జాతీయ భద్రతా అంశాల పరిధిలోకి వస్తుందనీ, దీనికి సంబంధించి కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. 8 మంది సాక్షుల వాంగ్మూలాలున్నాయని తెలిపారు. అక్కడ ఉన్న సిబ్బందిని నెట్టుకుంటూ, వారి విధులకు భంగం కలిగిస్తూ మేడిగడ్డను సందర్శించారన్నారు. అంతేగాకుండా అధికారిక రహస్యాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్‌తో చిత్రీకరించారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి కేంద్రం నోటిఫికేషన్ కాపీ అందుబాటులో లేకపోవడంతో నోటిఫికేషన్ కాపీతోపాటు సాక్షుల వాంగ్మూలాలను పిటిషనర్ తరఫు న్యాయవాదికి, కోర్టుకు సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేశారు.

# ఉప్పరపల్లిలో కొత్త బ్రేకర్ ఏర్పాటు..

### వరంగల్ ఎస్.సి. సూపరింటెండెంట్ ఇంజనీర్ గౌతం రెడ్డి

వర్ధన్నపేట,13మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ఉప్పరపల్లి గ్రామంలో ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు విద్యుత్ అధికారి వరంగల్ ఎస్.సి. సూపరింటెండెంట్ ఇంజనీర్ గౌతం రెడ్డి చేతుల మీదుగా కొత్త బ్రేకర్ ను ఏర్పాటు చేసి, ప్రారంభించడం జరిగిందని వరంగల్ రూరల్ డీ.ఈ. బి.భిక్షపతి తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని సబ్ స్టేషన్ లో కొత్తగా టౌన్ ఫీడర్ బ్రేకర్ చార్జ్ చేశారు. గత కొంతకాలంగా ఉప్పరపల్లి టౌన్ ఫీడర్ ఉప్పరపల్లి అగ్రికల్చర్ ఫీడర్ మీద ఉన్నది. ఉప్పరపల్లి అగ్రికల్చర్ ఎల్సి తీసుకున్నప్పుడు టౌన్ ఫీడర్ కు కూడా కరెంటుకు అంతరాయం కలిగేది. ఉప్పరపల్లిలో కరెంటు ప్రతిసారి పోతుందని గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ఆ ఇబ్బందుల నుండి అధిగమించడానికి ఒక కొత్త బ్రేకర్ ను ఏర్పాటు చేశామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏ.డి.ఈ. నటరాజ్, వర్ధన్నపేట ఏ.ఈ. తరుణ్, సబ్ ఇంజనీర్ శివ, లైన్ ఇన్స్పెక్టర్ హరియాన్, లైన్మెన్ లక్ష్మణ్, ఐలయ్య, ప్రవీణ్ కుమార్, సుమన్, రమేష్, సునీల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066